క్లుప్తంగా

తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ



నిజాంపేటలో తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేస్తున్న రమాదేవి

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని శని వారం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆర్డీఓ రమాదేవి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ మేరకు ఆమె కార్యాలయంలోని భూ రికార్డులను, ధరణి రిజిస్ట్రేషన్, ఎన్నికల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నందిగామ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రహరీ, తరగతి రోడ్డు వెడల్పు కూల్చి వేశారు. ఇట్టి గోడ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేశ్‌కుమార్, రమేశ్, శ్వేత, శ్రీకాంత్, రవి, సిబ్బంది పాల్గొన్నారు.

తై బజార్ వేలం



తై బజార్ వేలం నిర్వహిస్తున్న రమేశ్

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రమేశ్ ఆధ్వర్యంలో శనివారం తై బజార్ వేలం నిర్వహించారు. ఈ మేరకు తై బజార్ వేలంలో గ్రామానికి చెందిన అనాషి పోచయ్య రూ.1.66లక్షలకు కై వసం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ రమేశ్, పంచాయితీ కార్యదర్శి నర్సింలు మాట్లాడారు.

ప్రలోభాలకు గురికాకూడదు



ఓటు వినియోగంపై ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీడీఓ ఆనంద్, తదితరులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఓటరు తన విలువైన ఓటును ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా సక్రమంగా వినియోగించుకోవాలని మండల ఎంపీడీఓ ఆనంద్ అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రం చిలప్‌చెడ్ ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఓటు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించి, ఓటరు ప్రతిజ్ఞ చేయించారు కార్యక్రమంలో ఏపీఎం శ్యాం, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో భక్తుల పూజలు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని చాకరిమెట్లలో ప్రసిద్ధి చెందిన సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తజన సందోహం నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆంజనేయస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఈఓ శ్రీనివాస్, ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ, సిబ్బంది శ్రీనివాస్, రామకృష్ణ, ప్రధాన అర్చకులు దేవదత్తశర్మ, ప్రభుశర్మ, దేవిశ్రీ, శ్రీవాత్సవ్‌శర్మ ఉన్నారు.

భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దాం



నర్సాపూర్: భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సంఘాల నాయకులు

మెదక్ కలెక్టరేట్: భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దామని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం. మల్లేశం పిలుపునిచ్చారు. పట్టణంలో సీపీఎం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సంతోష్, గీత, లచ్చ గౌడ్, షౌకత్, ఆశయ్య, సత్యం, రాణి పాల్గొన్నారు.

జర్నలిస్టుల డిమాండ్లు పరిష్కరించాలి

మెదక్: జర్నలిస్టుల డిమాండ్లు కేంద్రం పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాళ్‌చారి డిమాండ్ చేశారు. షాహిద్ భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు నాగరాజు, రాష్ట్ర దాడుల వ్యతిరేక కమిటీ సభ్యులు మిన్పూర్ శ్రీనివాస్, ఐజేయూ మాజీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, ఫారూక్ హుస్సేన్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

నర్సాపూర్ పట్టణంలో..

నర్సాపూర్: భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటానికి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు నాగరాజు, నరేశ్, తలారి శ్రీకాంత్, నరేశ్, కుమార్, మహిపాల్, రాజిరెడ్డి, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో హోలీ సంబరాలు

చేగుంట(తూప్రాన్): మండల పరిధిలోని వల్లభాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ముందస్తు హోలీ సంబరాలను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రంగులను జల్లుకొని సంబరాలు చేసుకున్నారు. పండగ రోజున రసాయనాలతో కూడిన రంగులతో జాగ్రతగా ఉండాలని కళ్లలో రంగులు పడకుండా చూసుకోవాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచనలు చేశారు. ముందస్తు హోలీ సంబరాలను హెచ్‌ఎం పరమేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయురాలు సమత పర్యవేక్షించారు.

మంజీరా విద్యాలయంలో..

రామాయంపేట(మెదక్): పట్టణంలోని మంజీరా విద్యాలయంలోని విద్యార్థులు శనివారం హోలీ పర్వదినాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ సురేశ్‌కుమార్, కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి హోలీ పండగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాయిలాపూర్ పాఠశాలలో ..

కొడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాయిలాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ముందస్తు హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం బోయిని కృష్ణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా రంగులు చల్లుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలి సందర్భంగా రసాయనాలతో కూడిన హానికర రంగులు వాడొద్దని గోగు పూవు (మోదుగ పువ్వు)తో చేసిన రంగులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజలిదేవి, వసంత, విద్యార్థులు పాల్గొన్నారు.



కొడిపల్లి(నర్సాపూర్): రాయిలాపూర్ ప్రాథమిక పాఠశాలలో హోలి సంబరాల్లో విద్యార్థులు



చేగుంట(తూప్రాన్): వల్లభాపూర్ పాఠశాలలో హోలీ సంబరాలు జరుపుకుంటున్న చిన్నారులు



రంగులు చల్లుకుంటున్న రామాయంపేట మంజీరా విద్యార్థులు

చియా పంటతో అధిక లాభాలు



అల్లాదుర్గంలో చియా పంటను పరిశీలిస్తున్న ఏఈఓ నవీన్



కౌడిపల్లి(నర్సాపూర్): లింగంపల్లిలో మొక్కజొన్న పంటకోత ప్రయోగం చేస్తున్న ఏఓ, ఏఈఓ

అల్లాదుర్గం(మెదక్): చియా పంటతో అధిక లాభాలు ఉన్నాయని ఏఈఓ నవీన్ అన్నారు. శనివారం అల్లాదుర్గంలో ప్రయోగాత్మకంగా సాగు చేస్తున్న పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్తంలో చక్కర స్థాయిలను తగ్గించడంలో చియా పంట సహాయపడుతుందన్నారు. ఈ పంటను అల్లాదుర్గం గ్రామంలో కుర్మ బేతయ్య, అరుణ్ పొలంలో ఈ పంటను యాసంగిలో ప్రయోగాత్మకంగా కొంత విస్తీర్ణంలో సాగు చేయించామనిచడం తెలిపారు. పంటకు రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులను వేయాల్సిన అవసరం లేదన్నారు. చియా పంటకి మార్కెట్లో అధిక డిమాండ్ ఉందన్నారు. గత సంవత్సరం ఈపంటకు క్వింటాల్‌కు రూ.17,000ల ధర వచ్చిందన్నారు. కార్యక్రమంలో రైతులు బేతయ్యా, వలీ పాషా, బగిలి మల్లేశం, రమేశ్ పాల్గొన్నారు.

మొక్కజొన్న పంట కోత ప్రయోగం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కొట్టాల పంచాయతీ లింగంపల్లిలో రైతు కొండల్‌నాయక్ వ్యవసాయ పొలంలో శనివారం వ్యవసాయ అధికారులు మొక్కజొన్న పంటలో పంటకోత ప్రయోగం చేశారు. మొక్కజొన్న పంటలో అయిదు మీటర్ల పొడవు, వెడల్పు కొలతలు వేసి అందులో వచ్చిన మొక్కజొన్న కంకుల దిగుబడిని లెక్కించారు. 15 కిలోల 600 గ్రాములు దిగుబడి రావడంతో జిల్లా అధికారులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఓ స్వప్న, ఏఈఓలు దివ్యశ్రీ, రాజశేఖర్‌గౌడ్, ఏఎస్ఓ నర్సింలు పాల్గొన్నారు.

బీజేపీతోనే అన్ని రంగాల్లో దేశాభివృద్ధి

అల్లాదుర్గం(మెదక్): బీజేపీతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మండలాధ్యక్షుడు యాదగిరి అన్నారు. శనివారం అల్లాదుర్గంలో బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో బూత్ కమిటీ సభ్యుల బాధ్యతయుతంగా వ్యవహరిస్తే బీజేపీ విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు రాములు, బ్రహ్మం, గోపాల్, సాయిలుగౌడ్, రమేశ్, చంద్రశేఖర్, మారుతి, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నర్సాపూర్: గ్రామీణ ప్రజలు చట్టాలపై అవగాహన కల్గి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ కె.అనిత అన్నారు. మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె హాజరై మాట్లాడారు. ఆడపిల్లలకు 18 ఏళ్లు నిండిన తర్వాతనే పెళ్లిళ్లు చేయాలని, వయస్సు నిండక ముందు పెళ్లి చేస్తే చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ కింద చట్ట రీత్యా కఠినంగా శిక్షించబడతారని చెప్పారు. కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులు తమ పెళ్లిని స్పెషల్ మ్యారెజ్ ఆక్ట్ ద్వారా చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మిట్టపల్లి వెన్నెల, మిట్టపల్లి హరీశ్‌ల పెళ్లిని రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో అధికారులు వారి వివాహాన్ని రిజిస్ట్రేషన్ చేసి సర్టిఫికెట్ జారీచేశారు. దీంతో వారికి పెళ్లి రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాలను జడ్జి అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాది స్వరూపరాణి, ఆర్ఐ ఫైజల్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



పెళ్లి రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాలు అందిస్తున్న జడ్జి అనిత

'ఎండిన పంటకు పరిహారం వర్తింప చేయాలి'

నర్సాపూర్: అకాల వర్షాలకు పాడైన పంటలకు ఇస్తామన్న నష్టపరిహారాన్ని నీళ్లు లేక ఎండిపోయిన పంటలకు సైతం పరిహారం వర్తింప చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు యాదాగౌడ్, గౌరవ అధ్యక్షుడు మైసయ్యయాదవ్, ఉపాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్‌లు శనివారం రైతు వేదిక వద్ద విలేకరులతో మాట్లాడారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పాడైన పంటలకు పంట నష్టపరిహారం ప్రకటించడం ఆనందదాయకమని, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులకు వారు ధన్యవాదాలు తెలిపారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



హవేళిఘణాపూర్(మెదక్): ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీఓ రవీశ్వర్ గౌడ్

చిన్నశంకరంపేట(మెదక్): రానున్న ఎన్నికల్లో అందరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ కృష్ణమూర్తి కోరారు. మండలంలోని ఖాజాపూర్ కావేరి స్టీల్ పరిశ్రమలో కార్మికులకు ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పరిశ్రమల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుషాంగ్ గుప్తా, పరిశ్రమల వైస్ ప్రెసిడెంట్ తేజేశ్వరావు, మేనేజర్లు నారాయణగుప్తా, పరమేశ్వర్, రామకృష్ణ, అనిత్‌దూతే, అశోక్ వర్మ, అరుణ్ కేష్‌శర్మ, సతీష్, నవీన్, దవ్లాత్‌సింగ్, సంతోష్‌గౌడ్, స్వామిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కౌశల్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు అవగాహన సదస్సు

హవేళిఘణాపూర్(మెదక్): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం గ్రామస్తులు, అధికారులతో ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని అర్హత సాధించిన వారు కూడా వినియోగించుకునేలా తనవంతుగా కృషి చేస్తానని ఎంపీడీఓ ప్రతిజ్ఞ చేయించారు. పంచాయతీ సెక్రటరీలు, ప్రజలు పాల్గొన్నారు.

చెరువు కట్ట కాల్వలో చెత్త తొలగింపు

.మనోహరాబాద్(తూప్రాన్): పట్టణ సమీపంలోని పెద్ద చెరువు కట్ట కాలువలో పేరుకుపోయిన చెత్తను యంత్రాల సహాయంతో గురువారం తొలగించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి పేర్కొన్నారు. కొన్నాళ్లుగా వ్యర్థ పదార్థాలను కట్టు కాల్వలో పారబోయడం ద్వారా కట్టు కాలువ కురుకుపోయింది. దీంతో దుర్గంధం వెదజల్లుతోంది. ప్రజల నుంచి విన్నతులు రావడంతో జేసీబీ యంత్రం సహాయంతో ఆమె వ్యర్థాలను తొలగించామని చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ పట్టణంలో నెలకొన్న సమస్యలు పరిష్కారించి మున్సిపల్‌ను సమస్య రహిత మున్సిపల్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అన్నారు. ముఖ్యంగా పట్టణం దినదినం అభివృద్ధి చెందుతుందన్నారు. ట్రాఫిక్ సమస్య వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. త్వరలోనే ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే మార్గాలను గుర్తించి వాహనదారులకు సుఖవంతమైన ప్రయాణం కల్పిస్తామని స్పష్టం చేశారు.



పెద్ద చెరువు కట్టకాల్వలో జేసీబీ యంత్రంతో వ్యర్థాలను తొలగిస్తున్న దృశ్యం

పోలీస్‌స్టేషన్‌లో రికార్డుల పరిశీలన

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను శనివారం తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలను శాంతియుత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు వ్యాపారస్తులు రూ. 50 వేల పైబడి డబ్బులు, బంగారం వంటి వాటిని తీసుకువెళ్తే సరైన ఆధారాలు చూపించాలన్నారు. గ్రామాల్లో సభలు ఏర్పాటు చేసుకున్నట్లయితే తప్పనిసరిగా పోలీస్ శాఖ నుంచి అనుమతి పొందాలని తెలిపారు. వాహనాల్లో మద్యాన్ని అనుమతించరాదని చెప్పారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను ప్రతీ ఒక్కరు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట సీఐ వెంకటేష్, ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, ఏఎస్ఐ జయపాల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్, సునిత, కానిస్టేబుల్ నవీన్, వినోద్, నరహరి, అమనితో పాటు తదితరులు పాల్గొన్నారు.



పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ వెంకట్‌రెడ్డి

పోషకాహారం తప్పనిసరి



కౌడిపల్లి(నర్సాపూర్): పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ లక్ష్మి



మనోహరాబాద్(తూప్రాన్): పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

మనోహరాబాద్(తూప్రాన్): గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతులుగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజమ్మ పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని హైదర్‌గూడ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ్ పక్వాడ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ లత, గర్భిణులు, బాలింతలు, పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

కౌడిపల్లి(నర్సాపూర్): తల్లి బిడ్డ ఆరోగ్యం కోసం గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ రాయిలాపూర్ సెక్టార్ సూపర్‌వైజర్ లక్ష్మి తెలిపారు. మండలంలోని జాజితండా పంచాయతీ జగ్యతండాలో పోషన్‌పక్వాడలో భాగంగా గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించి సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సునీత, వైద్యసిబ్బంది రేణుక తదితరులు పాల్గొన్నారు. దీంతోపాటు కౌడిపల్లిలో సూపర్‌వైజర్ శశికళ ఆధ్వర్యంలో పోషన్‌పక్వాడ నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు ఫరీద, కమల, సుమిత్ర, నిర్మల, రజియ పాల్గొన్నారు.

గోమారంలో..

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని గోమారంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, బాలింతలు, గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వసుమతి వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పద్మావతి, సంతోషిణి, శాలిని, అమృత, రమాదేవి తదితరులు ఉన్నారు.



నర్సాపూర్ రూరల్: ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు

ఆవంచలో..

నర్సాపూర్ రూరల్: గర్భిణులు, బాలింతలు ప్రతీరోజు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ టీచర్ పాపరాణి అన్నారు. మండల పరిధిలోని ఆవంచలో అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పోషణ్ పక్వాడ్‌లో భాగంగా పోషకాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిరోజు పోషకాహారం తీసుకుంటామని వారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం నిర్మల, ఆశ వర్కర్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకే మా మద్దతు

చేగుంట(తూప్రాన్): వర్గీకరణకు సానుకూలంగా ఉన్న బీజేపీకే మద్దతుగా ఉంటామని ఎమ్మార్పీస్ మండల అధ్యక్షుడు రామస్వామి అన్నారు. 30 ఏళ్లుగా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు ఎవరూ ముందుకు రాలేదన్నారు. ఇటీవల ప్రధాని నరేంద్రమోదీ ఎస్సీ వర్గీకరణకు సానుకూల ప్రకటన చేయడంతో పాటు కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర కమిటీ ఆదేశాలతో బీజేపీకే పార్లమెంట్ ఎన్నికల్లో మద్దతు ఇస్తామన్నారు. సమావేశంలో నాయకులు మద్దూరి కృష్ణ, కుకునూరి స్వామి, అశోక్, బాలనర్సింలు, బక్కసాయా బాబా, శ్రీను తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ కార్మికుల నిరసన

శివ్వంపేట(నర్సాపూర్): ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని దొంతి పంచాయతీ పరిధిలోని మహి గ్రానైట్ పరిశ్రమలో ఎన్నో ఏళ్ల నుంచి తాత్కాలిక కార్మికులుగా పనిచేస్తున్న వారికి పరిశ్రమ నుంచి ఈఎస్ఐ, పీఎఫ్ సదుపాయాలు కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు వాపోయారు. చట్టబద్ధంగా కార్మికులకు చెందాల్సిన అలవెన్స్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు బానగారి శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి అన్నారు.

◆ బీజేపీ పట్టణాధ్యక్షుడిగాభానుచందర్

రామాయంపేట(మెదక్): బీజేపీ పట్టణాధ్యక్షుడిగా భానుచందర్ నియమించారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఉత్తర్వుల ప్రతిని శనివారం ఆయనకు అందజేశారు. పార్టీ పతిష్టతకు కృషి చేస్తానని ఈ సందర్భంగా భాను హామీ ఇచ్చారు. తన నియామకానికి సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

◆ సోమవారం చంద్రగ్రహణం లేదు

శివ్వంపేట(నర్సాపూర్): చంద్రగ్రహణం సోమవారం లేదని ఎలాంటి నియమాలు పాటించాల్సిన అవసరం లేదని వేద పండితుడు శాస్త్రుల వామనశర్మ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. భారతదేశంలో చంద్రగ్రహణం కనబడదని దీంతో ప్రజలు అనుమానాలు పెట్టుకోవద్దన్నారు. సోమవారం హోలి పండగ జరుపుకోవాలన్నారు.

◆ గుర్తు తెలియని వ్యక్తి మృతి



చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ బాలరాజు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. చేగుంటలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న గ్రామ పంచాయతీ ఈఓ నాగభూషణం పోలీసులకు ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. మృతుడు నలుపు రంగు టీషర్టు కాషాయ రంగులో షాలువాను ధరించి ఉన్నాడు. గుర్తుతెలియని వ్యక్తి మృతిగా కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి బంధువులు ఉంటే చేగుంట పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ తెలిపారు.

◆ బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగింత

నిజాంపేట(మెదక్): మండలంలోని వెంకటాపూర్(కె)గ్రామానికి చెందిన గైసింగారం నవీన్ గతంలో సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. దీంతో ఫోన్ పోయిందని పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశాడు. అతని సెల్‌ఫోన్ వివరాలను సీఈఐఆర్‌లో నమోదు చేసి ట్రేస్ చేసి బాధితుడికి తన మొబైల్‌ను శనివారం ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి అప్పగించారు.

◆ టీకాలు వేయించాలి

కౌడిపల్లి(నర్సాపూర్): పశువుల్లో గాలి కుంటు వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తగా నివారణ టీకాలు వేయించుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ రాజు తెలిపారు. శనివారం మండలంలోని రాజిపేటలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో జేవీఓ కృష్ణకుమార్, ఎల్ఎస్ఏ వీరారెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ చెన్నయ్య, గోపాలమిత్ర లక్ష్మి పాల్గొన్నారు.

◆ కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నిజాంపేట(మెదక్): మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు తహసీల్దార్ కార్యాలయంలో శనివారం తహసీల్దార్ సురేశ్‌కుమార్ కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ గంగాధర్ గౌడ్, తహసీల్దార్ సిబ్బంది శ్వేత తదితరులు పాల్గొన్నారు.

◆ రఘునందన్‌ను కలిసిన బీజేపీ నాయకులు

చేగుంట(తూప్రాన్): బీజేపీ పార్టీ సమావేశానికి వెళ్తున్న రఘునందన్‌రావును మాసాయిపేటలో పలు మండల నాయకులు కలిసినట్లు నియోజకవర్గ కోకన్వీనర్ గోవింద్ తెలిపారు. ఆయన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపికను అందించారు. మాజీ ఎంపీపీ కర్ణపాండు, నార్సింగి, మాసాయిపేట మండలాధ్యక్షులు బాల్‌రెడ్డి, వేణు, నాయకులు సంతోష్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సాయి, చంద్రశేఖర్, నాయకులు లింగారెడ్డి, జానకిరాం, రాకేశ్, నరేష్ తదితరులు ఉన్నారు.

◆ పంపుసెట్టు మోటార్ అందజేత

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని అంశానిపల్లెలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ దేవాలయానికి నర్సాపూర్ నియోజకవర్గ బీజేపీ నాయకుడు వాల్దాస్ మల్లేశం గౌడ్ శనివారం పంపుసెట్టు మోటార్‌ను అందజేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు దయాకర్ గౌడ్, బూత్ అధ్యక్షుడురవిగౌడ్, యాదగౌడ్, నర్సాగౌడ్, చంద్రగౌడ్, ప్రవీణ్ గౌడ్, గ్రామ గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

◆ పోలీసుల కవాతు

మనోహరాబాద్(తూప్రాన్): ఎన్నికల నేపథ్యంలో పోలీసులు మండల కేంద్రం, కాళ్లకల్‌లో శనివారం ఫ్లాగ్‌మార్చ్(కవాతు) నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణ మాట్లాడుతూ.. ప్రజలు, నాయకులు ఎన్నికల నేపథ్యంలో శాంతియుతంగా వ్యవహరించాలని ప్రజలను కోరారు. వీరి వెంట ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

◆ శనేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

కౌడిపల్లి(నర్సాపూర్): శని త్రయోదశి పురస్కరించుకొని మండలంలోని వెల్మకన్నలోని శనేశ్వరాలయంలో శనివారం ఆలయ పురోహితుడు ఉమాశంకర శర్మ, రవిప్రసాద్‌శర్మ పూజలు చేశారు. భక్తులు శనేశ్వరుడికి తైలాభిషేకం చేసి పూజలు చేశారు. బీజేపీ జిల్లా నాయకులు వాల్దాస్ మల్లేశ్‌గౌడ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

◆ కొలతల ప్రకారం సగటు వేతనం



కొల్చారం నర్సాపూర్): ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులకు కొలతల ప్రకారం సగటు వేతనం ఇస్తామని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఉపాధి కూలీలు చేపడుతున్న మట్టి రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించారు. అనంతరం ఉపాధి కూలీలతో ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. సగటు వేతనంపై అవగాహన కల్పించారు. ఆయన వెంట ఎంపీడీఓ లక్ష్మీనర్సింలు, ఏపీఓ మహిపాల్ రెడ్డి, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి విఠల్, పచాయతీ కార్యదర్శి ఫణీంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

◆ రుసుమును తగ్గించాలి

మెదక్ కలెక్టరేట్: ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) ఫీజు పెంచడంపై ప్రభుత్వం పునరాలోచించాలని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

◆ సాగుకు నీరందించండి

టేక్మాల్(మెదక్): మండల కేంద్రంలో చిన్న చెరువు కింద సాగు చేస్తున్న పొలాలకు నీరందించాలని కోరుతూ పలువురు రైతులు శనివారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు.

◆ వాహనాల తనిఖీ

హవేళిఘణాపూర్(మెదక్): మెదక్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన ఏసీబీ దాడుల నేపథ్యంలో మూడు రోజులుగా కనిపించని మెదక్‌రూరల్ ఎస్ఐ శనివారం సాయంత్రం ఔరంగాబాద్ తీన్ నెంబర్ చౌరస్తా వద్ద ఎన్నికల దృష్ట్యా వాహనాల తనిఖీల్లో పాల్గొన్నారు.

◆ కేంద్ర ప్రభుత్వం దాడులు ఆపాలి

మెదక్ కలెక్టరేట్: కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలపై దాడులు చేస్తుందని, వాటిని నిలిపివేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశం పేర్కొన్నారు. శనివారం సీపీఎం కార్యాలయం ఎదుట సీఎం కేజ్రివాల్ అరెస్టును నిరసిస్తూ నిరసన తెలిపారు.